క్లుప్తంగా

పంట బోదె మూసేశారంటూ ఫిర్యాదు

అమలాపురం టౌన్: పట్టణంలోని కొంకాపల్లి ప్రాంతంలో కొందరు రియల్టర్లు, మరికొందరు భవన యాజమానులు అక్కడ ప్రవహించే పంట బోదె మూసేసి, మురుగు నీరు పారే డ్రెయిన్లపై పలు కట్టడాలు నిర్మిస్తుండడంతో అవస్థలు పడుతున్నామని 19, 20 వార్డుల ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. డ్రెయిన్లపై సిమెంట్ బల్లలు వేయడం వల్ల డ్రెయిన్ సక్రమంగా పారడం లేదని, దీనివల్ల వర్షాకాలంలో ముంపుబారిన పడతామని ఆందోళన వ్యక్తం చేశారు. పంట బోదెను తిరిగి తెరిపించాలని కోరారు. ఇదే సమస్యపై స్థానిక కౌన్సిలర్ సత్య లక్ష్మి సైతం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గాడిమొగలో పోలీసుల కవాతు



గాడిమొగలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న కోరంగి ఎస్ఐ రవికుమార్

తాళ్లరేవు: మండలంలోని గాడిమొగ గ్రామంలో కోరంగి ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛాయుతంగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాల భద్రత, భరోసా ఉంటుందని తెలియజేసేందుకే కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, కోరంగి పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ వర్ధంతి

అమలాపురం రూరల్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కామనగరువులో ఆయన చిత్రపటానికి సర్దార్ పాపన్న గౌడ్ సంఘ అధ్యక్షుడు రాజులపూడి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కామన గంగాధరరావు, రాజులపూడి సత్యనారాయణ, రాజులపూడి మహేశ్వరరావు, కామన రాజు తదితరులు పాల్గొన్నారు.

భజన మందిర నిర్మాణానికి సహకరించాలి



ఇస్కాన్ స్థలాన్ని పరిశీలిస్తున్న శివానంద నిమయిదాస్

అమలాపురం రూరల్: మండలంలోని జనుపల్లి గ్రామంలో ఇస్కాన్ జగన్నాథ స్వామి మందిర నిర్మాణానికి భక్తులు సహకరించాలని ఇస్కాన్ రాజమండ్రి చైర్మన్ శివానంద నిమయిదాస్ కోరారు. మట్టిని సేకరించి మెరక పనుల నిమిత్తం గ్రామ పెద్దలతో చర్చించామన్నారు. జయంతి ట్రావెల్స్ అధినేత సుబ్రహ్మణ్యం సహకరిస్తామని చెప్పారన్నారు. త్వరలోనే జగన్నాథ స్వామి భజన మందిరం, బ్రహ్మచారి ఆశ్రమం, వంటశాలలు వంటి నిర్మాణాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గణాల భారతి, రామాలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, ప్రభాకర్, సానబోయిన వీరభద్రరావు, శ్యామ్ సత్యధర్మదాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్



పాలిటెక్నిక్ కోచింగ్‌కు హాజరైన విద్యార్థులు

అమలాపురం టౌన్: జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాసిన అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు సదరు సంఘం ప్రతినిధులు తెలిపారు. స్థానిక దక్షిణామూర్తి వీధిలోని ఆల్ఫా స్కూలులో మంగళవారం ఏర్పాటుచేసిన ఉచిత క్యాంపులో ఇందుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విత్తనాల శ్రీనివాసరావు, ఆల్ఫా స్కూలు ప్రిన్సిపాల్ సాయి, సూరిబాబు ఫ్యాకల్టీలుగా కోచింగ్ ఇస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పల్లంరాజు, రాష్ట్ర సంఘం నాయకుడు వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

వలంటీర్ రాజీనామా

తాళ్లరేవు: మండలంలోని పిల్లంక శివారు కొత్తలంకకు చెందిన వలంటీర్ అయితాబత్తుల గోపాలకృష్ణ మంగళవారం రాజీనామా చేశాడు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేశాడు. ప్రతిపక్ష పార్టీలు వలంటీర్లపై లేనిపోని రాద్ధాంతం చేస్తుండడం, ప్రధానంగా పింఛనుదారులకు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకోవడంపై మనస్తాపం చెంది తాను రాజీనామా చేసినట్లు గోపాలకృష్ణ తెలిపాడు.

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- తాండవపల్లి, వన్నెచింతలపూడి, రంగాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



వన్నెచింతలపూడిలో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న మంత్రి విశ్వరూప్



తాండవపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

అమలాపురం రూరల్: చంద్రబాబు ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మండలంలోని తాండవపల్లి, వన్నెచింతలపూడి, రంగాపురం గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత శెట్టపల్లిలో వనువులమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార రథంపై నుంచి మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌లు ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం మంత్రి విశ్వరూప్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాను గుర్తుపై ఓటేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. మహిళలు హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్నారు. ఇంటింటికీ తిరుగుతూ తనకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ఏడోసారి పోటీ చేస్తున్న తాను ఇంతటి ప్రజాస్పందన ఎప్పుడు చూడలేదన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్ల ద్వారా పేదలకు ఇంటికే తెచ్చి ఇచ్చే పింఛన్ ఈ నెల ఇంకా అందలేదని, దానికి చంద్రబాబు, జనసేన నాయకులే కారణమన్నారు. వలంటీర్లపై టీడీపీ తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి వెంకటేశ్వరబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాస్, కామిశెట్టి శ్రీనివాస్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు కాలేపు శ్రీను, సర్పంచ్‌లు గంగుమళ్ల ఏసుబాబు, తిరుకోటి సూజాత, రేలంగి దుర్గారావు, నక్కా అరుణకుమారి, చెల్లుబోయిన నాని, గణేష్, డీసీసీబీ డైరెక్టర్ యిళ్ల గోపాలకృష్ణ, ఎంపీటీసీలు రేవు శ్రీనుబాబు, పరమట నాగమణి, రామకృష్ణ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, వైస్ ఎంపీపీ పాలమూరి బాలకృష్ణ, కలిదండి బాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే మాదిగలకు గౌరవం



ఉప్పలగుప్తంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్



సీతారామపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్

ఉప్పలగుప్తం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే మాదిగలకు గౌరవం దక్కిందని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. మండలంలోని ఉప్పలగుప్తం, పెదగాడవిల్లి, చినగాడవిల్లి, ఎస్.కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన మాదిగ సామాజిక వర్గీయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలనలోనే మాదిగ కులస్తులకు రెండు మంత్రి పదవులు దక్కాయన్నారు. అందులో 75 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ మాదిగలకు కేటాయించి ఆత్మగౌరవాన్ని కాపాడిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మాదిగలకు అన్ని విధాలా పెద్దపీట వేస్తున్న సీఎం జగన్ నాయకత్వాన్ని మనమంతా స్వాగతించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మాదిగలంతా జగనన్న వైపే నిలబడి ఎమ్మెల్యే పినిపే విశ్వరూప్, ఎంపీ రాపాక వరప్రసాద్‌రావులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తొత్తరమూడి బాబులు, దుర్గారావు, కొల్లి మురళీకృష్ణ, చేట్ల రామకృష్ణ, మోకాటి సత్యనారాయణ, వేపాటి సీతారాముడు, కొమానపల్లి మహేష్, పెదపూడి సుబ్బారావు, పలివెల పెద్దిరాజు, ఉందుర్తి వెంకటేశ్వరరావు, తవిటికి శ్రీరాములు, నాగేశ్వరరావు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మాదిగలందరూ వైఎస్సార్ సీపీకే ఓటు వేయాలి

అల్లవరం: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలందరూ వైఎస్సార్ సీపీకి ఓటు వేసి ఆదరించాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. కోడూరుపాడులోని సీతారామపేటలో మంగళవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ అభ్యర్థి పినిపే విశ్వరూప్, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ముమ్మిడివరపు సుధీర్, నూటికుర్తి శ్రీను, జొన్నాడ రాజేష్, పెదపూడి నాగభూషణం, జొన్నాడ రామకృష్ణ, యార్లగడ్డ సుబ్రహ్మణ్యం, కూనవరపు సత్యనారాయణ, దిగుమర్తి ప్రసాద్, శివ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో ముందంజపై అభినందనలు

అమలాపురం టౌన్: పన్నుల వసూళ్లలో జిల్లాలోని మున్సిపాలిటీల పరంగా అమలాపురం మున్సిపాలిటీని 85 శాతంతో ముందంజలో నిలిపినందుకు కమిషనర్ ఎస్.మనోహర్, రెవెన్యూ అధికారి ఎస్.శివాజీలను మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్, రుద్రరాజు నానిరాజు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంసాని బులినాని, పలువురు కౌన్సిలర్లు అభినందించారు. రూ.8.11 కోట్ల లక్ష్యానికి గాను రూ.6.90 కోట్ల మేర పన్నులు వసూలు కావడంపై మున్సిపల్ కార్యాలయంలో మిగిలిన విభాగాల అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే స్ఫూర్తితో మున్సిపాలిటీలోని అన్ని విభాగాల అధికారులు పనిచేసి పట్టణ ప్రగతికి దోహదపడాలని కమిషనర్ మనోహర్ ఆకాంక్షించారు.

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష



తిళ్లకుప్పలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- తిళ్లకుప్ప పంచాయతీలో ఎన్నికల ప్రచారం



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని మహిళలను కోరుతున్న ఎమ్మెల్యే పొన్నాడ

ముమ్మిడివరం/ఐ.పోలవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీకి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. ఐ.పోలవరం మండలం తిళ్ల కుప్ప పంచాయతీ పరిధిలోని దొడతిప్ప, శెట్టిబలిజ కాలనీ, పెద పేట, పెద తిళ్లకుప్ప, మొల్లి చెరువు ప్రాంతాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎండను సైతం లెక్క చేయకుండా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. మహిళలు, వృద్ధులు, యువత ఆయనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులిచ్చి వీర తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. మే 13న జరిగే ఎన్నికలకు మేమంతా సిద్ధం, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి అధికార దాహం తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన లేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి అండగా నిలవాలన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి రాష్ట్రానికి మంచి చేస్తున్న జగనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మోర్త మిరియాం జ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సతీష్‌రాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఢిల్లీ నారాయణ, పెయ్యల చిట్టిబాబు, మండల పార్టీ కన్వీనర్ పిన్నమరాజు వెంకటపతిరాజు, నల్లా నరసింహమూర్తి, కాశి బాలమునికుమారి, కోలా బాబ్జీ, ఉంద్రు వెంకట కృష్ణ, పేరాబత్తుల వీరబాబు, శీలం వెంకటరమణ, రేవు సత్యనారాయణ, రాయుడు శ్రీనివాసరావు, మీసాల అంజి, ఏలూరు అదినారాయణ, పి.బాబ్జిరాజు, సుంకర నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

యానాంలో ప్రారంభమైన బ్యాలెట్ ఓటింగ్

దివ్యాంగులు, వృద్ధుల ఇళ్లకు వెళ్లి ఓటింగ్ నిర్వహణ



బ్యాలెట్ ఓటింగ్ కోసం ఓటర్ల ఇంటికి బయలుదేరిన ఎన్నికల యంత్రాంగం

యానాం: పుదుచ్చేరి లోక్‌సభ నియోజకవర్గ స్థానానికి జరిగే ఎన్నికల్లో భాగంగా మంగళవారం బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పటిష్ట పోలీస్ భద్రత మధ్య ప్రారంభమైంది. ముఖ్యంగా దివ్యాంగులు, 85 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, అనారోగ్యంతో కదలలేని స్థితిలో ఉన్న ఓటర్లు ఈ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి ఆధ్వర్యంలో బ్యాలెట్ ఓటింగ్‌కు కావాల్సిన సామగ్రిని ఆయా ఓటర్ల ఇంటికి తీసుకెళ్లారు. తొలిరోజు 69 బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయని ఆర్ఏఓ మునిస్వామి తెలిపారు. నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులు, 85 ఏళ్ల పైబడినవారు కలిపి మొత్తం 302 మంది ఉన్నారని, బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఐదు రోజుల పాటు కొనసాగుతుందన్నారు. బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో ఐదుగురు సభ్యుల బృందం గెజిటెడ్ ఆఫీసర్, పోలింగ్ ఆఫీసర్, మైక్రో అబ్జర్వర్, సపోర్టింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. ఎస్పీ రాజశేఖరన్ తదితరులు ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

సౌండ్ సిస్టం అందజేత



ఎస్ఐ మనోహర జోషికు సౌండ్ సిస్టం అందిస్తున్న యూనియన్ సభ్యులు

ఉప్పలగుప్తం: భీమేశ్వర సౌండ్ సిస్టం, లైటింగ్, జనరేటర్స్ యూనియన్ సభ్యులంతా కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉపయోగించుకునేందుకు పోర్టబుల్ సౌండ్ సిస్టంను ఎస్ఐ కె.మనోహర జోషికు మంగళవారం బహూకరించారు. మండలంలోని నంగవరం గ్రామంలో యూనియన్ సభ్యులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ కె.మనోహర జోషి మాట్లాడుతూ సభ్యులంతా ఐక్యతతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ సభ్యులు మాట్లాడుతూ లైటింగ్, సౌండ్ సిస్టం వృత్తినే జీవనాధారంగా చేసుకుని బతుకుతున్న తమకు పండగలు, ఫంక్షన్‌ల సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎస్ఐ జోషికు తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు చప్పిడి దుర్గారావు, కార్యదర్శి కుంపట్ల సురేష్, చల్లా సత్యనారాయణ, అడపా సత్తిరాజు, పలివెల రాంప్రసాద్, బొక్కా సూరిబాబు, శీలం నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ విధానాలతో ఉపాధికి దెబ్బ



సమావేశంలో మాట్లాడుతున్న సిటింగ్ ఎంపీ వైథిలింగం, చిత్రంలో మాజీ సీఎం నారాయణసామి

యానాం: దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలతో యువతకు ఉపాధి కల్పన లేకుండా పోయిందని పుదుచ్చేరి సిటింగ్ ఎంపీ, కాంగ్రెస్ అభ్యర్థి వి.వైథిలింగం పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఆయన స్థానిక ఆనంద్ రీజెన్సీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైల్వే వంటి రంగాలను సైతం ప్రైవేటీకరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా డీఎంకే, కాంగ్రెస్ తదితర పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడిందని, దీనిని గెలిపిస్తే మూడు నెలల్లోపే 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నవారికి రుణాల మంజూరు, మహిళా రక్షణకు ప్రత్యేక విధానం అనుసరిస్తామన్నారు. రైతులు పండించే పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేస్తామన్నారు. పుదుచ్చేరిలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఇటీవల గంజాయి తాగిన ఆకతాయిలు బాలికపై అత్యాచారం చేశారని వివరించారు. యానాం ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రంగసామిని ఓడించడం వల్లే యానాం ప్రజలపై కక్ష తీర్చుకుంటున్నారని మాజీ ముఖ్యమంత్రి నారాయణసామి విమర్శించారు. సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పళ్లంరాజు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్లాడి సత్తిబాబు, అర్ధాని దినేష్, చక్రవర్తి, లంక బంగారం తదితరులు పాల్గొన్నారు.

రజకులకు అండగా 'జగనన్న చేదోడు'



గొల్లపల్లిని కలసిన నియోజకవర్గ రజక సంఘ నాయకులు

రాజోలు: రజకులకు ప్రభుత్వం అమలు చేసిన జగనన్న చేదోడు పథకం ఎంతో అండగా నిలిచిందని రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రాష్ట్ర వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్రంధం రవికుమార్ ఆధ్వర్యంలో రాజోలు నియోజకవర్గానికి చెందిన పలువురు రజక సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా గొల్లపల్లిని కలిశారు. సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ బీసీలకు అండగా నిలిచిన ఏకైన రాజకీయ పార్టీగా వైఎస్సార్ సీపీ కీర్తి గడించిందన్నారు. రాష్ట్రంలో 48 అసెంబ్లీ, 11 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు అవకాశం కల్పించారన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో బీసీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ స్థానాలను విజయపథంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. రజక సంఘ నాయకులు గోగన్నమఠం శ్రీనివాసరావు, శీలం త్రిమూర్తులు, తలుపూరి కరుణాకర్‌రావు, మాగాపు నాగేంద్ర, గుమ్మడి ఏడుకొండలు, కోటిపల్లి శ్రీను, పాదలాడ శ్రీనివాసరావు, రామేశ్వరపు ప్రసాద్, గుడాల జాను తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ



బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న నాయకులు

అయినవిల్లి: మండలంలోని వెలువలపల్లి అగ్నిప్రమాద బాధితులకు ఏపీఎస్సీడబ్ల్యూఏ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇటీవల వెలువలపల్లికి చెందిన బూల కృష్ణమూర్తి తాటాకిళ్లు దగ్ధమై సర్వం కోల్పోయాడు. ఆయన కుటుంబానికి జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగారురాజు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నేరెడిమిల్లి సత్యనారాయణ, ఏపీఎస్సీడబ్ల్యూఏ మాజీ అధ్యక్షుడు జనిపెళ్ల బీమారావు, సభ్యులు వార సునీల్ కుమార్, ఈవీవీ సత్యనారాయణ, కుసుమ సురేష్, గుమ్మడి వెంకట్ సమకూర్చిన నిధులతో నిత్యావసరాలు అందజేశారు.

వైభవంగా సప్త కలశారాధన



పెదపట్నంలంకలో కోదండరాముని విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్న భక్తులు

మామిడికుదురు: పెదపట్నంలంక దేవి సెంటర్‌లో కొలువుదీరిన కోదండరామస్వామి వారి పాల శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా రెండో రోజు మంగళవారం పలు ప్రత్యేక పూజలు జరిగాయి. ముత్యాల వీవీ లక్ష్మీసత్యనారాయణ–శ్రీదేవి, ముత్యాల అమ్మిరాజు–కుమారి, ముత్యాల దుర్గాప్రసాద్–ఉషాదేవి దంపతులు ప్రధాన కర్తలుగా పాల్గొని పూజలు చేశారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ వేద పండితులు పలు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బుధవారం ఉదయం 7.15 గంటలకు శ్రీహనుమత్ సీతారామ లక్ష్మణ సమేత కోదండ రామచంద్రస్వామి ప్రతిష్ఠ జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

సేవలే ఉద్యోగస్తులకు గుర్తింపు



రాజా దంపతులను సత్కరించిన పంచాయతీ కార్యదర్శులు

అల్లవరం: ఉద్యోగి తన జీవిత కాలంలో ప్రజలకు అందించిన సేవలే వారికి గుర్తింపునిస్తాయని ఎంపీడీఓ కృష్ణమోహన్ అన్నారు. అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో గూడాల పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ చేసిన అడబాల రాజేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా దంపతులను దుశ్శాలువా, పూలమాలతో సత్కరించి ప్రశంసాపత్రం అందించారు. పలువురు సహోద్యోగులు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సూరపరాజు, ఏఓ లక్ష్మణరావు, ఎంఈఓ కిరణ్‌బాబు, ఈఓపీఆర్‌డీ ఎన్‌వీవీ సత్యనారాయణ, కార్యదర్శులు రాజమోహన్, శ్రీరామచంద్రమూర్తి, కేవీవీ సత్యనారాయణ, దుర్గా శ్రీను, చిక్కం శ్రీను, పి శ్రీను, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

పితాని బాలకృష్ణకు సత్కారం



పితాని బాలకృష్ణను సత్కరిస్తున్న జి.వేమవరం నాయకులు

తాళ్లరేవు: ఇటీవల వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్న పితాని బాలకృష్ణను జి.వేమవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు గండి రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు యర్రంసెట్టి అప్పారావు, ఉపసర్పంచ్ మట్టా లింగమూర్తి, దెయ్యాల సత్తిబాబు, శ్రీపాదం శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలకృష్ణను దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు.

ఎంపీ వైథిలింగానికి ఘన స్వాగతం

యానాం: పుదుచ్చేరి లోక్‌సభ నియోజకవర్గానికి కాంగ్రెస్ తరఫున పోటీచేస్తున్న సిటింగ్ ఎంపీ వి.వైథిలింగం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి యానాం చేరుకున్నారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టపాసులు కాల్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అదే సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక చారిత్రక జామియా మసీదులో జరిగిన ప్రార్థనల్లో కాంగ్రెస్ అభ్యర్థి, సిటింగ్ ఎంపీ వైథిలింగం పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు ఇఫ్తార్ విందు అందించారు. ఆయనతో పాటు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి, మాజీ కేంద్రమంత్రి మల్లిపూడి పళ్లంరాజు తదితరులకు కాంగ్రెస్ ఇన్‌చార్జి మల్లాడి సత్తిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధాని దినేష్, లంక బంగారం, చక్రవర్తి, కాటంశెట్టి రామ్మూర్తి, గుత్తుల రామారావు తదితర నాయకులు స్వాగతం పలికారు.

మద్యం షాపుల మూసివేతకు ఆదేశాలు

యానాం: ఈ నెల 19న పుదుచ్చేరి లోక్‌సభ ఎన్నికలతో పాటు పలు సరిహద్దు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సైతం జరగనున్న నేపథ్యంలో ఆయా పోలింగ్ రోజుల్లో నాలుగు రోజుల పాటు మద్యం షాపులు మూసివేయాలని ఎల్జీ రాధాకృష్ణన్ మంగళవారం గెజిట్ నోటిఫికేషన్ జారీచేశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 17 నుంచి 19 వరకూ పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాంల్లో మద్యం షాపులు, బార్‌లు, కల్లు దుకాణాలు, క్లబ్‌లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలోనే మాహేలో ఏప్రిల్ 24 నుంచి 26 వరకూ, యానాంలో మే 11 నుంచి 13 వరకూ మద్యం దుకాణాలు మూసేయాలని ఉత్తర్వులిచ్చారు.

సామాజిక పింఛన్ల పంపిణీపై సమీక్ష

అమలాపురం టౌన్: మున్సిపాలిటీ పరిధిలో సామాజిక పింఛన్ల పంపిణీ ఏర్పాట్లపై కమిషనర్ ఎస్.మనోహర్ మంగళవారం రాత్రి మున్సిపల్ కార్యాలయంలో సమీక్షించారు. పట్టణ పరిధిలోని 4,675 పింఛన్ల పంపిణీని బుధ, గురువారాల్లో పూర్తి చేయాలని వార్డు సచివాలయాల కార్యదర్శులను ఆదేశించారు. పింఛన్‌దారుల్లో దివ్యాంగులు, నడవలేని రోగులు, వృద్ధులకు వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇవ్వాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ మూర్తి, వార్డు సచివాలయాల అడ్మిన్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

నవోదయకు ఎంపికైన విద్యార్థులు



రేలంగి మోక్ష దీపిక



రాజులపూడి నవ్యశ్రీ విజయ

కాట్రేనికోన: మండలంలోని చెయ్యేరు అగ్రహారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థినులు రేలంగి మోక్షదీపిక, రాజులపూడి నవ్యశ్రీ విజయ నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, వారికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులను ఎంపీపీ పాలెపు లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు నేల కిషోర్‌కుమార్, నల్లా నరసింహమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పినపోతు రాజశేఖరం తదితరులు అభినందించారు.